వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 23 జూలై 2023

## మంచి అలవాట్లతో బాల్యం భద్రం

### డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్



పీలేరు, జూలై22 ప్రభాతవార్తః

పట్టణంలోని యల్లమంద క్రాస్‌లోని అంగన్‌వాడీ, ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థు లకు తలుపుల వైద్యాధికారి చంద్రశేఖర్, పారామెడికల్ సిబ్బందితో కలిసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంపై కురిసే వర్షాలు శరీరంపై ప్రతికూల ప్రభావం చూపి జలుబు, జ్వరాలు, తల, ఒల్లునొప్పులు మొదలగు చెడు ప్రభావం చూపి అది చదువుపై మరింత చెడు ప్రభావం చూపుతుందని, విద్యార్తులు అలవర్చుకునే మంచి అలవాట్లతో బాల్యం భద్రంగా ఉంటుంద న్నా రు. తాజా ఆహారం, వడబోసి చల్లా ర్చిన నీరు, శుభ్రమైన తాగునీరు, వ్యక్తి గత మరుగుదొడ్లు ఉపయోగించి తరువాత చేతులుసబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నా రు. పిల్లలకు రక్తపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సక్రమంగా సేవలు అందించాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



గాలివీడు, జూలై 22 ప్రభాతవార్త :

సచివాలయ ఉద్యోగులు వారి పరిధిలో ఉన్న విధులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సూచించారు. శనివారం మండలంలోని గాలివీడు-1,2,అరవీడు గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదలకు అందించే అన్ని రకాల ప్రభుత్వ పథకాలు సక్రమంగా అర్హులకు అందేవిధంగా చూడాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపైనే ఉందన్నారు.ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిదారుల అర్హుల జాబితా ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో పొందుపరచాలని సూచించారు.ఉద్యోగులంతా గ్రామాల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించే విధంగా విధులు నిర్వహించాలని ఆయాన ఉద్యోగులకు సూచించారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,మండల అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు సురేష్ కుమార్,రాధిక రెడ్డి,సచివాలయం కన్వీనర్ సుబ్బారెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# రక్తసిక్తమైన జాతీయ రహదారి

### - 5 మంది మృతి, నలుగురికి తీవ్ర గాయాలు - 15 మందికి స్వల్ప గాయాలు

### - ఆర్టీసీ బస్సును ఢీకొన్న సిమెంటు ట్యాంకర్ లారీ



ఓబులవారిపల్లె, జులై 22, ప్రభాతవార్త:

కడప - చెన్నై ప్రధాన జాతీయ రహదారి ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు పంచాయతీలోని పద్మశాలీ కాలనీ సమీపాన శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం ఐదు గంటలకు చిన్నఓరంపాడు పంచాయతీ జ్ఞానంపల్లికి చెందిన శ్రీనివాసులు(47), కొమరావతి శేఖర్(50), చిట్వేలి మండలానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి(49), ఖలీల్‌బాషా(50), మరో చిన్న పాప చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘోర రోడ్డు ప్రమాదం చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. కాళ్లు, చేతులు విరిగి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ కాపాడాలని ప్రయాణికుల ఆర్తనాదాలు మిన్నంటాయి. పోలీసుల సహకారంతో 108 ద్వారా కొంత మందిని ప్రథమ చికిత్స నిమిత్తం రాజంపేట, కడప, తిరుపతికి తరలించారు. రాజంపేట, కడప నుంచి వస్తున్న సిమెంటు లారీ తిరుపతి నుంచి కడప వెళ్తున్న ఆర్టీసీ బస్సునుఢీకొనడంతో కండక్టరు కూర్చునే వైపు భాగమంతా దెబ్బతినడంతో అందులో ప్రయాణికులు వారు 5 మంది మృత్యువాతపడ్డారు. మరో 20 మందికి తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నట్లు ఓబులవారిపల్లి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రమాద స్థలానికి రాజంపేట డీఎస్పీ చైతన్య, కోడూరు సీఐ ఓబులవారిపల్లి పోలీసులు చేరుకొని పలువురిని ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. 4 గంటల పాటు ట్రాఫిక్ క్రమబద్దీకరించారు. ఏది ఏమైనా ఇలాంటి ఘోర రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. భారీ వాహనాల డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు అతి వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపి మద్యం సేవించిన వాహన డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయాలని కోరుతున్నారు.



అట్టుడికిన జాతీయ రహదారి..

జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదం చూసిన ప్రతి ఒక్కరూ నివ్వెరపోయారు. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా అటుటడికింది. ఆర్టీసీ ప్రయాణం అన్న రోడ్డుపై ప్రయాణించాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి దాపురించిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం పెద్దపీట

### జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, ఎమ్మెల్యే చింతల



పరికరాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :

విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గిరీషా పిఎస్, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు తెలిపారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్‌హైస్కూల్ నందు అలింకో సహకారం, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి నిధులతో విభిన్న ప్రతిభావంతులకు ట్రైసైకిళ్ళు, వీల్‌ఛైర్స్, బ్యాటరీ సైకిళ్ళు పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు పోల్డింగ్ వీల్‌చైర్స్, బ్యాటరీ సైకిళ్ళు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. స్పందనాలో కూడా విభిన్న ప్రతిభావంతులు పరికరాల కోసం అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. వివిధ సమస్యలను ఎంపి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నాలుగు నెలలుగా విభిన్న ప్రతిభావంతులను గుర్తించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులుగా ఉంటే ధరఖాస్తు చేసుకొన్న వారికి పరికరాలు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు. అర్హులుగా ఉన్న విభిన్న ప్రతిభావంతులకు పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ ఛైర్‌పర్సన్ ముంతాజ్‌పఠాన్, ఆర్డీఓ మురళి, ఏడి క్రిష్ణకిషోర్, తహశీల్దార్ షేక్‌మహబూబ్‌చాంద్, వెలుగుస్కూల్ కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

### మందులు, ఆపరేషన్ థియేటర్ పరిశీలన

### ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించనున్న అధికారులు



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు.

బద్వేలు, జూలై 22 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి షేక్ నాసుం బాష ఆధ్వర్యంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామకృష్ణ, వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, జనార్ధన్‌రావు, కృష్ణ నాయక్ లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రభుత్వం హెల్త్ సెంటర్‌కు అందిస్తున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. వైద్య సేవలు, ఇతర సేవలు ఏ విధంగా నడుస్తున్నాయి? ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారా? లేక వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చూపుతున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందించిన పనిముట్లు అంబులెన్స్, ల్యాబ్ ఎక్విప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్, యూనిట్ విభాగం, త్రాగునీటి ఆర్‌వో ప్లాంటులు ఏ విధంగా వినియోగిస్తున్నారనే దానిపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు, ఇతర సామాగ్రి వినియోగం గురించి ప్రత్యేకంగా విచారించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు విధానం తదితర రికార్డుల నిర్వహణ గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రిగా పేరు పొంది 30 పడకల ఆసుపత్రిగా సేవలందిస్తున్న బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడంతో వైద్యాధికారులు అవాక్కయ్యారు. ఎవరైనా ఫిర్యాదులు చేశారా? లేక తనిఖీలలో భాగంగా వచ్చారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. విజిలెన్స్ అధికారుల తనిఖీలతో చుట్టుపక్కల ఉండే ప్రభుత్వ ఆసుపత్రుల అధికారులు అప్రమత్తమయ్యారు. గతంలో బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రి తీరుపై కొన్ని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో జరుగుతున్న తీరుపై, సేవలపై నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు పనిచేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖామంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



రాయచోటి, జూలై 22 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని స్పందన హాలులో శనివారం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా సమక్షా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదట గత సమావేశంలో వివిధ అంశాల్లో పేర్కొన్న సమస్యలపై శాఖాపరంగా తీసుకొన్న చర్యలు, గృహ నిర్మాణం, నాడు నేడు, ఐసిడిఎస్, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్యం, ఆరోగ్యశ్రీ, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిలో భాగంగా జగనన్న శాశ్వత భూ రక్షా పథకం, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించనున్నారు.

**సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేద్దాం :**

జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ప్రారంభంలో కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో 2022 మే మరియు నవంబరు మాసంలో రెండు సార్లు జిల్లా సమీక్షా సమావేశాలు జరిగాయని, ప్రస్తుతం ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన మూడవ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరుగుతోందన్నారు. జిల్లాలో ఎంపితో పాటు అందరూ శాసనసభ్యులు, ఎఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ అందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సమావేశంలో ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తీసుకున్న చర్యలు కార్యాచరణ నివేదికను సభ్యులకు అందజేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత సమర్ధవంతంగా అమలు చేస్తూ అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో అందరం కృషి చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో సక్రమంగా విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత, ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలన్నారు. అనంతరం గృహనిర్మాణం, విద్యా వ్యవస్థ, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, వ్యవసాయశాఖ, సచివాలయం వ్యవస్థ, ఉద్యానవన పంటలు, పశుసంవర్ధక శాఖ, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల పనితీరుపై అధికారులను సమగ్ర నివేదికను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పి. ద్వారకానాధ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, భాస్కర్, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నేత జగన్‌మోహన్‌రెడ్డి

### గడప గడపలో ఎమ్మెల్యే కొరముట్ల



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కొరముట్ల

చిట్వేలి, జులై 22 ప్రభాతవార్త

పేదల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికై గడప గడప కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం, శనివారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైసిపి సీనియర్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డిలతో కలిసి చిట్వేలి గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వారిని అడుగుతూ వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు చేరువుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతిపక్షాలకు సవాల్ః ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని టిడిపి, జనసేనలు వైసిపి ప్రభుత్వంపై కుట్ర పన్నుతున్నాయని కొరముట్ల ఆరోపించారు. ఏ ఇంటికి వెళ్లినా మమ్మల్ని, మా ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరు ఆదరిస్తున్నారని అది చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆయన అన్నారు. విజయం తనదేనని నమ్మకం ఉంటే కలిసికట్టుగా కాదు ఒంటరిగా పోటీకి రావాలని ప్రతిపక్షాలకు సవాలు విసిరారు. తాను నిలిచిన చోట గెలవలేని పవన్‌కళ్యాణ్ మా ప్రభుత్వంపై విమర్శించడం సబబు కాదన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా వైసిపి గెలుపును వారు ఆపలేరని, ఇది ముమ్మాటికి నిజమని కొరముట్ల గెలుపుపై భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, బి.రమణారెడ్డి, ఎంపిపి చంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, తహశిల్దారు శిరీషా, ఎంపిడిఒ శివరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అన్సర్, సుబ్బరాయుడు, గుండయ్య, హాజరత్‌రెడ్డి, మోచర్ల నరసింహులు, నవీన్, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో రైతే శాస్త్రవేత్త

### - వ్యవసాయ పద్ధతుల అమలులో ప్రథమస్థానంలో ఏపీ - పులివెందులలో ప్రసంగించిన వ్యవసాయమంత్రి గోవర్ధన్‌రెడ్డి



క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్‌రెడ్డి

పులివెందుల, జూలై 22, ప్రభాతవార్త ః

వ్యవసాయ రంగంలో రైతే శాస్త్రవేత్త అని, ప్రకృతి వ్యవసాయం ద్వారా బంజరు భూములను బంగారు భూములుగా మార్చవచ్చని, ప్రకృతి సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు ఉండాలని, అప్పుడే మంచి జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్దతులు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటిస్థానంలో ఉందని, ప్రజల ఆకలి తీర్చే రైతాంగానికి, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న మన రాష్ట్రంలో రైతు స్వర్ణయుగం సాగుతోందని ఆయన పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని ఏపీకార్ల్ ప్రాంగణంలో రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు పరిశోధన కోర్సు అకాడమిక్ మొదటి బ్యాచ్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పాదకతను పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఆ దిశగా ప్రకృతి వ్యవసాయంను రాష్ట్రంలో విస్తృతం చేయడం జరుగుతోందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం ఒక వ్యవసాయ పరిశోధనా కేంద్రం కావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఈ ఆకాంక్షకు రైతుసాధికార సంస్థ కార్యరూపాన్ని ఇస్తోందన్నారు. 2030 నాటికి ప్రపంచానికి ఆహార కొరత లేకుండా తీర్చాలనే యూనిసెఫ్ లక్ష్యాన్ని అధిగమించేందుకే రైతులను శాస్త్రీయంగా విద్యావంతులను చేయడం జరుగుతోందన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులను పూర్తిగా తగ్గించి సహజమైన ఎరువులను వాడటం వల్ల పర్యావరణ సహిత ఆరోగ్యమైన దిగుబడులను ఉత్పత్తి చేయడం ఈ రైతు శాస్త్రవేత్త కోర్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు శిక్షణ ఇవ్వడంతో పాటు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి అవగాహన పెంపొందించడం, ఇత రాష్ట్రాలు, ఇతర దేశాల్లో అమలు చేస్తున్న పలు సహజసిద్ద సాగుబడి పద్దతులను పరిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ పరిశోధనలకు, వ్యవసాయ విజ్ఞానానికి మూల బిందువుగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించారన్నారు. జర్మనీ, భారత ప్రభుత్వాల సమన్వయంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఏకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ (ఐజీజీఏఏఆర్ఎల్) సంస్థ ఈ అంశంలో ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. రైతుల పరిశోధన, విజ్ఞానానికి ఈ అకాడమీ ఒక వేదికగా మారడమే కాకుండా లాభదాయక, ప్రకృతి వ్యవసాయ సాగు నమూనాల రూపకల్పన, పర్యావరణహిత ప్రకృతి వ్యవసాయంలో విధానపరమైన మార్పులు తీసుకురావడంతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వ్యాపింపచేసేందుకు ముఖ్య కేంద్రంగా పనిచేస్తుందన్నారు. నాలుగేళ్ల వ్యవధి కలిగిన ఈ ప్రత్యేక కోర్సులో రైతు శాస్త్రవేత్తలకు నాలుగు విధాలా శిక్షణ ఇస్తారన్నారు. ప్రతి గ్రామాన్ని వాతావరణం తట్టుకునే గ్రామంగా అభివృద్ధి చేయడం ఈ కోర్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ అకాడమీ ద్వారా తొలి రెండేళ్లలో 1000మంది రైతు శాస్త్రవేత్తలను తయారు చేసి ఆ తరువాత ప్రతి ఏటా మూడు వేల మంది రైతు శాస్త్రవేత్తలను తయారు చేయడం రైతు సాధికార సంస్థ లక్ష్యమని తెలిపారు. ఐజీకార్ల్ ప్రాంగణంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా సూక్ష్మసేద్యం, ఉద్యానపంటల సాగునీటి సదుపాయం కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందిన రైతులకు సూక్ష్మసేద్య పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు మంత్రి గోవర్ధన్‌రెడ్డిని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు గణేష్‌కుమార్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇ.తిరుపాల్‌రెడ్డి, ఉద్యాన సలహాదారు శివప్రసాద్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పురపాలిక ఛైర్మన్ వరప్రసాద్, రైతు సాధికార సంస్థ సీఈవో రామారావు, జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, ఏడీఏ అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 461 మంది విద్యార్థులకు అడ్మిషన్లు



వేంపల్లె, జూలై 22, ప్రభాతవార్త

ఆర్జీయూకేటీ ఆర్.కె.వ్యాలీలో రెండో రోజు శనివారం యూజీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో 461మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. దీంతో ఆర్.కె.వ్యాలీ క్యాంపస్‌కు చెందిన మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తయింది. ఈనెల 24, 25తేదీల్లో ఒంగోలు క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఉంటుందని ఆర్.కె.వ్యాలీ డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు.

## డంపింగ్ యార్డుకు 10 ఎకరాలు స్థలం కేటాయింపు

వార్త IVవ పేజీలో

## జగనన్న సురక్షతో వికలాంగుడికి ట్రై సైకిల్

తంబళ్లపల్లె, జులై 22, ప్రభాతవార్త:



జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఓ వికలాంగునికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో బ్యాటరీ ఆపరేటింగ్ ట్రై సైకిల్ లభించింది. ఈనెల 7వ తేదీన గుండ్లపల్లి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గంగిరెడ్డిపల్లి పంచాయతీ గోవిందువారిపల్లెకు చెందిన వికలాంగుడు చాంద్ బాషా ట్రై సైకిల్ కోసం గతంలో ఎంత మందికి చెప్పినా ప్రయోజనం లేదని గ్రామసభలో మొర పెట్టుకున్నాడు. సభలోని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచులు మౌలాలి, తులసి నాయక్, బాబురెడ్డిలు స్పందించి ఎమ్మెల్యేతో సంప్రదించి యుద్ధ ప్రాతి పదికన చాంద్ బాషాకు బ్యాటరీ ఆపరేటింగ్ ట్రై సైకిల్ అందజేశారు. దీంతో చాంద్‌బాషా ఆనందానికి అవధులు లేవు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిదులు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజా సదా రుణపడి ఉంటానని చెప్పడం విశేషం.

## జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:



ఆగస్టు 6వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సీనియర్ పాత్రికేయులు చౌడం సురిబాబు పిలుపునిచ్చారు. చేనేత దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను శనివారం ప్రెస్‌క్లబ్‌లో వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి బొమ్మిశెట్టి చంద్రశేఖర్, ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, శ్రీనివాసులు, సీనియర్ పాత్రికేయులు చౌడం నాగార్జునతో కలిసి ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలిపారు. మోదీ 2015లో చెన్నై జాతీయ చేనేత దినోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడే విధంగా పట్టు చీరను రూపొందించిన అపార నైపుణ్యం గల చేనేత కార్మికులను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఆగస్టు 6న జరిగే జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలన్నారు.

## సేవా కార్యక్రమాలతోనే ఆత్మసంతప్తి

వాల్మీకిపురం,జూలై 22 ప్రభాతవార్తః



మనం ఆర్థికంగా ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజంలో మనం చేపట్టే సేవా కార్యక్రమాలతోనే ఆత్మ సంతప్తి లభిస్తుందని, మానవసేవయే మాధవసేవ అని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణలోని కొత్తపేట వీధిలో సాయి నారాయణ సేవ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి 400 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. అనంతరం పట్టణానికి చెందిన ప్రయివేటు పాఠశాల యాజమాని రమణ ఐదు ప్యాకెట్లు బియ్యాన్ని సాయి నారాయణ సేవా ట్రస్టుకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా దాతను అభినందించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయి నారాయణ సేవ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యం 400నుంచి 500మందికి అన్నదానం చేస్తుండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి కేశవరెడ్డి కష్ణమూర్తి, నాయకులు ఆనందరెడ్డి, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్లంపల్లె చెరువును పరిశీలించిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:



చెరువులు, కొండలో యథేచ్ఛగా మట్టి దోపిడీ జరుగుతోందని గత కొద్ది రోజులుగా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్నామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి పుట్లంపల్లె చెరువును పరిశీలించారు. పుట్లంపల్లి చెరువును కాపాడాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దొంగ లేఅవుట్లలో చెరువుల మట్టిని తొలగించి అమాయక ప్రజలను బలి చేస్తు న్నారన్నారు. అక్రమంగా మట్టి దోపిడీకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

## మర్యాదపూర్వక కలయిక

### – వైకాపా విద్యార్థి నేత పసుపులేటి సాయిదత్త..

కడప కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని వైసీపీ విద్యార్థి విభాగం కడప జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయిదత్త అన్నారు. శనివారం కడప వైవీయూలో విద్యార్థి విభాగం జిల్లా నాయకులతో కలిసి యోగివేమన యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ చితా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్యలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైకాపా విద్యార్థి నేత పసుపులేటి సాయిదత్త మాట్లాడుతూ వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వం నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు జేఎండీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులు షాహిద్, శ్రీకాంత్, సందీప్ పాల్గొన్నారు.

## జగన్ పాలన ప్రతిపక్షాన్ని దూషించడానికే సరిపోయింది

### – శ్రీనివాసరెడ్డి మండిపాటు

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:



జగన్ పాలన నాలుగేళ్లు పూ ర్తయినా ప్రతిపక్షాలను దూషిం చడానికి సరిపోయిందని చేసిందే మీ లేదని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, హరిప్ర సాద్‌లు అన్నారు. శనివారం వా రు నగరంలోని గాయత్రి టవర్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందనో లేక సర్వేలో ఓడిపోతాననే భయంతో ప్రతిపక్షాలను దూషిస్తున్నారన్నారు. ఇలా ప్రభుత్వ ధనంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎక్కడపడితే అక్కడ నీ తండ్రి వయసు ఉన్న చంద్రబాబునాయు డును తిట్టడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎన్‌జీవో రాష్ట్ర కౌన్సిల్ విజయవంతం చేయాలి

కడప కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:



అసోసియేషన్ వైఎస్ఆర్ కడప జిల్లా కార్యవర్గ సమావేశం ఎన్‌జీవో హోంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు బి.శ్రీని వాసులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డి ఆదేశాల ప్రకారం రాష్ట్ర కౌన్సిల్ విజయవంతం చేస్తాం. ఈ కార్య వర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్, జిల్లా కార్యవర్గం, సిటీ, తాలూకా అధ్యక్షులు కార్యదర్శులు, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు. వచ్చే నెల 21, 22 తేదీల్లో విజయవాడలో రాష్ట్ర కౌన్సిల్ విజయవంతం చేయాలని ప్రతి తాలూకా, జిల్లా నుంచి ఉద్యోగులు 1500 మందికి పైగా ఉద్యోగులు రావడానికి అన్ని తాలూకా లు వచ్చి విజయవంతం చేస్తామన్నారు.

## మణిపూర్ సంఘటన బాధాకరం..

కడప కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:



మణిపూర్‌లో ఇద్దరు ఆడపిల్లలను నగ్నంగా ఊరేగించిన ఘటన బాధాకరమని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి అన్నారు. శనివారం కడపలో ఆయన మాట్లాడుతూ ఇరవైల్లో ఉన్న మహిళ, 30లలో ఉన్న మహిళ, యాభైకు దగ్గరగా ఉన్న మహిళలను బలవంతంగా వివస్త్రను చేసి నడిపించడం సహించరాదన్నారు. బీజేపీ వైఫల్యమని విమర్శించారు. బాధితులను ఆదుకోవాలన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు ఏ రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు ప్రొద్దుటూరులో బిజెపి సీమస్థాయి నేతల సమావేశం..!

### - రాష్ట్ర బిజెపి అధ్యక్ష హోదాలో మొదటిసారి పాల్గొననున్న పురంద్రీశ్వరి

### - రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు

(అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త)



కడపజిల్లా ప్రొద్దుటూరులో బిజెపి రాయలసీయ స్థాయి నేతల సమావేశం ఆదివారం జరగనుందని రాష్ట్ర బిజెపి కార్దదర్శి నాగోతు రమేష్‌నాయుడు తెలిపారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి సీమలో జరుగుతున్న పార్టీ జోనల్ స్థాయి సమావేశంలో దగ్గుబాటి పురం ద్రీశ్వరి పాల్గొననున్నారన్నారు. ఈ సమావేశంలో రాయలసీమ ప్రజలు ఎదుర్కొం టున్న అన్ని రకాల సమస్యలపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందన్నారు. పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పుర ంద్రీశ్వరి, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిల జోడి బిజెపిని అధికారం వైపు నడిపిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తప రిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమను తాకట్టు పెట్టా రని, సీమ సమస్యలు ఎక్కడివి అక్కడే అన్న చందంగా పడిఉన్నాయన్నారు. సీమలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపైన సమావేశంలో చర్చించడంతో పాటు ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన కృషి బిజెపి చేస్తుందన్నారు. ముఖ్యంగా రాయలసీమలో ప్రజలను పట్టి పీడిస్తున్న సాగు, త్రాగునీటి సమస్యలు, వలసల పైన ప్రొద్దుటూరులో జరిగే సమావేశంలో ప్రత్యేకంగా చర్చించనున్నామన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురంద్రీశ్వరితో పాటు, బిజెపి అగ్రనాయకులు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, టి.జి.వెంకటేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డిలతో పాటు రాయలసీమకు చెందిన ముఖ్యనేతలు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ, సంస్థాగత నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని నాగోతు రమేష్‌నాయుడు వివరించారు.

## వర్షా కాలంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

### – అర్బన్ ఎస్ఐ కత్తి వెంకట రమణ

బద్వేలు అర్బన్, జూలై 22 ప్రభాతవార్త :



వర్షా కాలంలో వాహనదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ తెలిపారు. శని వా రం అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు రహదారులలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనదారులు సహకరించాలని వాహనదారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎస్ఐ కత్తి వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షా కాలం కావడం వలన ఎక్కువ వర్షాలు పడినపుడు వాహనదారులు వాహనాలు నడిపే టపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కువ వర్షాలు పడినపుడు సడన్ బ్రేకులు వేయడం వలన అదుపుతప్పే అవకాశాలున్నాయని, ప్రతి వాహనదారుడు వర్షా కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాలు నడపడం వలన ఎటు వంటి ప్రమాదాలకు గురికాకుండా ఉంటారన్నారు. ముఖ్యంగా వేగాన్ని తగ్గించి పరిస్థితులను బట్టి వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు దూర ప్రాంతాలకు వెళ్ళేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం మంచి దన్నారు. వాహనదారులు సీటు బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు చట్టాలకు లోబడి ఉండాలని, చట్టాలను అతిక్రమిస్తే వారిపై చట్ట పర మైన చర్యలు తప్పవన్నారు. ఆటో, ద్విచక్ర వాహనదారులు ఎక్కడపడితే అక్కడ వాహనాలు రోడ్డుపైన నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా ఉండాల న్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలందించే విధంగా పోలీసులు ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజల సమస్యలను తీర్చడమే పోలీసుల ముఖ్య లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. వర్షా కాలంలో ప్రజలు, వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని వారు సూచించారు.

## స్థానిక ఎస్ఈబీ కార్యాలయంలో వాహనాల వేలం పాట

పీలేరు, జూలై 22 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లా రాయచోటి ఎస్ఈబీ సూపరింటెండెంట్ మధుసూధన్ ఆధ్వర్యంలో పీలేరు ఎస్ఈబీ స్టేషన్‌లో సారాయి కేసులో పట్టుబడిన 8 వాహనాలకు వేలం పాట నిర్వహించగా ప్రభుత్వం ధర రూ.46300 కాగా జీఎస్టీతో సహా ప్రభుత్వానికి రూ.70,918లు ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్, ఎస్సై లక్ష్మీ నరసయ్య సిబ్బంది, వేలం పాట పాడదలచినవారు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో బీజేపీ విఫలం

### – మహిళా కాంగ్రెస్

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:



దేశ మహిళలకు రక్షణ కల్పించడంలో బీజేపీ ఘోరంగా విఫలమైందని నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం ఎర్రముక్క పల్లి సర్కిల్‌లో లావణ్య అధ్యక్షతన కళ్లకు నల్ల రిబ్బన్ ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. మణిపూర్ మహిళలు గ్యాంగ్ రేప్ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన అత్యంత హేయమైనదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. దీనికి కారకులైన దోషులను తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, పుల్లయ్య, శ్రీనివాసులు, కుళాయప్ప, బాబు, శివ, తిరుమలేష్, ప్రసాద్, సిద్దు, మహిళా నాయకురాళ్లు మల్లిక, నౌషాద్, పల్లవి, రోజా, గౌషియా, ముంతాజ్, ఫాతిమా, దీప రమాదేవి, లక్ష్మిదేవి, సుధా, శ్యామలా, అరుణ పెద్ద ఎత్తున మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో మారణ హోమాన్ని ఆపండి

### – ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఎండీ ప్రసాదరావు

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:




విలువైన నిండు ప్రాణాలతో ఎంతో సుందర చారిత్రకమైన చర్చి కట్టడాలు అగ్నికి ఆహుతి చేయడం తగదని సమస్యలు చర్చించుకోవడం ద్వారా మాత్రమే పరిష్కరించబడతాయని ఆరోగ్య మాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ ఎండీ ప్రసాదరావు అన్నారు. శనివారం సాయంత్రం ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం నందు మణిపూర్ లో జరుగుతున్న మారణ హోమాన్ని ఆపాలని అందులో అమరులైన వారి ఆత్మకు నిత్య విశ్రాంతిని చేకూరాలని ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## కంటి ఆపరేషన్ల క్యాంప్ విజయవంతం

రామాపురం, జూలై 22

ప్రభాతవార్త :



రామాపురం మండలంతో పాటు రాయచోటి నియోజకవర్గంలోని మండలాల ప్రజలకు దృష్టిలోపాలు వుండకూడదన్న ఉద్దేశ్యంతో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 460 మందికిపైగా కంటి వ్యాధులు గల రోగులను పరీక్షించి 70 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరిలో సగం మందిని అదే రోజు తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించారు. అందరికీ ఆపరేషన్లు విజయవంతం అయ్యాయని వైద్యనిపుణులు తెలిపారు. కంటి రోగులెవ్వరికీ ఎటు వంటి ఖర్చులు లేకుండా ఆపరేషన్లు,మందులు, భోజన, రవాణా వసతులను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఉచితంగా కల్పించడం విశేషం. మిగిలిన రోగులను కూడా ఈ నెల 25 న మంగళవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లను నిర్వహింపచేయనున్నారు. పేదల కళ్ళలో కొత్త కాంతులు నింపుతున్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషిని నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజలు ప్రసంసిస్తున్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం,జులై 22 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి అధిక శ్రావణ మాసం మెదటి శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు.సమీప గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు హాజరై లక్ష్మీనరసింహ స్వామిని కన్నుల పండుగగా దర్శించుకొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. దాతల సహకారంతో ఆలయం వద్ద అన్నదానాన్ని నిర్వహించారు.గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో స్దానికులే కాకుండా స్దానికేతరులు కూడా పాల్గొన్నారు.

## మణిపూర్ మారణహోమానికి మోదీ నైతిక బాధ్యత వహించాలి

### – మైనార్టీ నేత సయ్యద్ సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:



మణిపూర్ రాష్ట్రంలో సభ్యసమాజం తలదించుకునేలా మహిళలను నగ్నంగా ఊరే గించి మానభంగం చేసి చంపిన అల్లరిమూకలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని మైనార్టీ నేత ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం మణిపూర్ బాధితులకు సంఘీభావం తెలిపారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని మణిపూర్ బాధితులకు తక్షణం న్యాయం చేయాలని అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్రపతి పాలన విధిం చాలన్నారు. మణిపూర్ కిరాతక చర్యలను అరికట్టలేని ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజా సంబంధాల బాధ్యులుగా యంబడి ఈశ్వరయ్య

పోరుమామిళ్ళ, జూలై 22 ప్రభాతవార్త



పోరుమామిళ్ళ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న యంబడి ఈశ్వరయ్యను ప్రజా సంబం ధాల బాధ్యులుగా ఎంపిక చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ నరేష్ తెలిపారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా॥ నరేష్ అధ్యక్షతన జరిగిన స్టాఫ్ మీటింగ్‌లో కళాశాల అధ్యాపకుడు, ప్రముఖ కవి, సామాజిక కార్యకర్త అయిన యంబడి ఈశ్వరయ్యను ప్రజా సంబంధాల బాధ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు పీరయ్య, అల్లా బకాష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ

పీలేరు, జూలై22 ప్రభాతవార్తః



ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్‌లో భాగంగా టీబీ యూనిట్ వైద్యాధికారి చంద్ర శేఖర్‌నాయక్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ గ్రేటర్, వాసవికపుల్ సౌజన్యంతో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం నాలుగవ విడత వితరచణ చేయడం జరిగింది. కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు అరవింద్, వారి సభ్యులు, అధ్యక్షులు మహిధర్, సభ్యులు పాల్గొన్నారు. టీబీ యూనిట్ పర్యవేక్షకులు మోహన్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## మానవుని నిత్య జీవితానికి "పై" అవసరం





గణిత శాస్త్ర పితామహుడు ఆర్కిమెడిస్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వివిఎస్ మూర్తి

కడప, జూలై 22 ప్రభాతవార్త :

ప్రజల దైనందిన జీవితం, వివిధ అధ్యయన రంగాలలో పై ఆవశ్యకత ఎంతైనా ఉందని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి తెలిపారు. శనివారం పై దినోత్సవం సందర్భంగా వారుబీ టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతిక,ఆర్కిటెక్చర్, భవన నిర్మాణ ఇంజనీరింగ్ రంగాలలోను, గోపురాల లోనూ, కంప్యూటర్ గ్రాఫిక్స్, మోడలింగ్, డిజిటల్ పరిశ్రమల రంగాలలోను, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ , తయారీ రంగాలలోను,గణిత శాస్త్ర భావనలకు సోపానం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయ పడుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ శ్రీవాణి, ప్రోగ్రాం కార్యనిర్వాహక అధ్యక్షులు వై సతీష్ కుమార్ రెడ్డి, కే రాజేశ్వరమ్మ, కార్యనిర్వాహక సిబ్బంది అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రతి ఇంటికి సుభిక్ష

వేంపల్లె, జూలై 22, ప్రభాతవార్త ః



జగనన్న సురక్ష ప్రతి ఇంటికి సుభిక్ష అని వేంపల్లె ఎంపీపీ లక్ష్మి గాయత్రి, సర్పంచి శ్రీనివాసులు అన్నారు. వేంపల్లె మండలంలోని చింతలమదుగుపల్లె సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రహంతుల్లాఖాన్, కటిక చంద్ర, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

పోరుమామిళ్ళ రూరల్, జులై

22ప్రభాతవార్త:



శ్రీ అవధూత కాశినాయన మండలం వద్దమాను సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల వైఎస్సార్ సిపి అధ్యక్షులు నల్లేరు విశ్వనాథరెడ్డి, మండల ఎంపిపి పోలమ్మ, ఎంపిటిసి ఎం. గురివిరెడ్డి, వద్దమాను గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈరిపోగు అల్ఫోన్సమ్మ, వాలంటీర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు రైతులు, రైతు కూలీల కొరకు వైద్యశిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 22

ప్రభాతవార్త :



రైతులు, రైతు కూలీలు, వారికుటుంబాలు, గ్రామస్థుల కొరకు నేడు నియోజకవర్గంలోని రాజుపాలెం మండల కేంద్రమైన రాజుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఆప్కాబ్ ఛైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి తెలిపారు. శనివారం స్థానిక రోటరీ క్లబ్లో వారు మాట్లాడుతూ కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్, రోటరీ క్లబ్ వారి సహకారంతో నిర్వహించే ఈ శిబిరంలో ఫిజీషియన్ అక్షత్ కుమార్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు రాజా రామ్మోహన్ రెడ్డి, డయాబెటాలజిస్ట్ వరుణ్ కుమార్ రెడ్డి, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ హరీష్ కుమార్, ఆర్థోపెడీషియన్ అన్నా సత్య ప్రవీణ్ కుమార్, ఎండ్రోకైనాలజీ పవన్ కుమార్ రెడ్డి, గైనకాలజిస్ట్ మీనా కుమారి, డెంటిస్ట్ అనిల్ కుమార్ రెడ్డి సేవలందిస్తారని వివరించారు. కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. కావున రాజుపాలెం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, ట్రెజరర్ బాల సూర్యారావు, మల్లెల రాజారామ్ రెడ్డి పాల్గొన్నారు.

## రేషన్ షాప్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

### మహాసభను జయప్రదం చేయాలి

### – డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ

బద్వేలు అర్బన్, జూలై 22 ప్రభాతవార్త :



రేషన్ షాప్ ్స డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల ను ప్రభుత్వం స్పందించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని బద్వేలు డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ అన్నారు. శనివారం వార్త విలే కరితో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ షాపు డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షు లు మందాడి వెంకటరావు ఆధ్వర్యంలో మహాసభ ఈ నెల 23వ తారీఖున విజయవాడలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలో డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలైన డీలర్లకు రూ.20 వేలు నుండి రూ.25 వేలు వేతనా లు మంజూరు చేయాలని, భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు మంజూరు చేయాల న్నారు. కరోనాలో మృతిచెందిన డీలర్లకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని డీలర్ల పలు సమస్యలపై సుధీర్ఘంగా చర్చించి వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వాని కి నివేదిక సమర్పించనున్నట్లు వారు తెలిపారు. గత కొన్నేళ్లుగా నిరుపేదల కోసం నిత్యావసర సరుకులు అందించడంలో డీలర్ల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొంటున్న డీలర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి డీలర్ల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని వారు కోరారు. డీలర్ల సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో జరగబోవు కార్యక్రమానికి బద్వేలు ప్రాంతం నుండి ప్రత్యేక వాహనాలలో బయల్దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోషియేషన్ కమిటీ సభ్యులు బాష, పుల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మీ,

## 20 లక్షల వ్యయంతో వత్తలూరు రోడ్డులో మున్సిపల్ పార్కు

రాజంపేట అర్బన్, జులై 22 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ క్రీడామైదానం పక్కనే 20 లక్షల వ్యయంతో పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తెలిపారు. రాజంపేటలో జూనియర్ కళాశాల, హైస్కూల్, క్రీడా మైదానానికి 100 కోట్ల పైబడి విలువ చేసే స్థలాన్ని వితరణ చేసిన దివంగత కూచివారిపల్లె సర్పంచ్ గుత్తా వెంకటరామానాయుడు, గుత్తా పిచ్చమ్మ జ్ఞాపకార్థం వారి పేరుతోనే పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో తీర్మానం కూడా చేసినట్లు తెలిపారు. వందల కోట్ల విలువైన ఆస్తులు తృణపాయంగా భావించి ప్రజల కోసం దానం చేసిన దాతల పేర్లతో పార్కు ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్కు నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ పరీక్షా ఫలితాలు విడుదల

వైవియూ, జూలై 22 ప్రభాతవార్త :



కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ మరియు కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విభాగాలకు సంబంధించిన నాలుగవ సెమిస్టర్ రెగ్యులర్, మొదటి,రెండవ,మూడవ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ విడుదల చేశారు.శనివారం విశ్వవిద్యాలయంలో పరీక్ష విభాగం తో కలిసి ఫలితాలను స్క్రీన్ పై విడుదల చేశారు. వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ నాలుగవ సెమిస్టర్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ మరియు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ లో 69 శాతం మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామన్నారు.అతి తక్కువ సమయంలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్ష విభాగంను వైస్ ఛాన్సలర్ అభినందించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి,అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇ.సి.సుప్రియ,పరీక్షల నియంత్రణ సహాయ అధికారి ఉదయ ప్రకాష్ రెడ్డి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ మారణహోమానికి మోదీ నైతిక బాధ్యత వహించాలి

### – మైనార్టీ నేత సయ్యద్ సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:



మణిపూర్ రాష్ట్రంలో సభ్యసమాజం తలదించుకునేలా మహిళలను నగ్నంగా ఊరే గించి మానభంగం చేసి చంపిన అల్లరిమూకలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని మైనార్టీ నేత ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ డిమాండ్ చేశారు. శనివారం మణిపూర్ బాధితులకు సంఘీభావం తెలిపారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని మణిపూర్ బాధితులకు తక్షణం న్యాయం చేయాలని అల్లరి మూకలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. రాష్ట్రపతి పాలన విధిం చాలన్నారు. మణిపూర్ కిరాతక చర్యలను అరికట్టలేని ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## జగనన్న సురక్ష ప్రజలకే రక్ష : ఎంపిపి

వీరబల్లి, జూలై 22 ప్రభాతవార్త :



జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత ఉండి ఇంకా అందుకోలేని వారు ఎవరైనా ఉంటే వారి కోసమే అని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం వంగిమల్ల పంచాయతీలో సచివాలయం నందు ఆ గ్రామ సర్పంచ్ సరస్వతమ్మ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే ఈ పథకంలో దరఖాస్తు చేసుకొని ఎటువంటి రుసుము లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చు అన్నారు. రాష్ట్ర ప్రజల కోసమే ఆయన రాత్రింబవళ్లు శ్రమిస్తూ పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. ఆయన పరిపాలనలో ప్రజలు సుఖంగా ఉండాలనేదే ఆయన కోరిక అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు కావలసిన అవసరాలను సమస్యలను సచివాలయాల ద్వారా తీర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లీశ్వరి, తసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జయచంద్ర రెడ్డి, ఎంపీటీసీ నాగులయ్య , సర్పంచ్ సరస్వతమ్మ , కటారి రెడ్డెయ్య రెడ్డి ,మాజీ సర్పంచ్ అహ్మద్ భాష ,మాజీ జెడ్పీటీసీ అన్నయ్య, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ వర్మ, కటవార రెడ్డయ్య రెడ్డి, రాజంపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోపూరి రెడ్డెయ్య నాయుడు, సచివాలయ సిబ్బంది, అధికారులు, వాలంటీర్లు,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో రామకోటి పుస్తకాలు సమర్పించిన భక్తబృందం

పోరుమామిళ్ళ రూరల్, జులై



22ప్రభాతవార్త:

శ్రీ రామకోటి పుస్తకాలు భక్తులు పూర్తి చేసిన వాటిని ఈనెల 20న పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వ స్వామి దేవస్థానం నుండి భద్రాచలం యాత్రకు బయల్దేరామని ప్రగతి శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ వెం కటేశ ్వరస్వామి ఆలయంలో భక్తులు అందజేసిన రామకోటి పుస్తకాలను భక్తిశ్రద్ధల తో ప్రజల నిర్వహించి అనంతరం భద్రాచలం స్వామివారికి అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఇటువంటి పుణ్య కార్యక్రమంలో భాగస్వాములు కావడం మన అదృష్టమ న్నారు. ఈ కార ్యక్రమంలో ప్రగతి శ్రీనివాస్ దంపతులు, కాటసాని వెంకటరెడ్డి దంపతులు, తులసి రవి దంపతులు, వెంకటసుధాకర్ దంపతులు, బొన్నలగడ్డ శ్రీధర్ దంపతులు, యాదాల వెంకటసుబ్బయ్య దంపతులు పాల్గొన్నారు.

## మహాత్ముల జీవితాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

### వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా

మదనపల్లెక్రైం, జులై 22 ప్రభాతవార్త:



విద్యార్థులకు మహాత్ముల జీవిత చరిత్ర గురించి చెప్పడం, రాయించడం వంటివి చేస్తే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని పట్టణ వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్యభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం చంద్రశేఖర్ ఆజాద్ జయంతి వేడుకలను నిర్వ హించారు. ఈ కార్యక్రమం స్కూల్ వ్యవస్థాపకులు సంపత్‌కుమార్, ప్రిన్సి పాల్ మానస పద్మ నాభునిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లా డుతూ ఆజాద్ పోరాట స్ఫూర్తి నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతోమంది యువతకు స్ఫూర్తిగానిలిచిందన్నారు. ఇలాంటి మహనీయుని జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆజాద్ కోర్టు గట్టం డ్రామా సభను ఆకట్టుకొంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిహెచ్‌ఓలు అంకితభావంతో పని చేయాలి

### డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్

మదనపల్లెక్రైం, జులై 22 ప్రభాతవార్త



సిహెచ్‌ఓలు అంకితభావంతో పని చేయాలని అన్నమయ్యజిల్లా డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. సమాజ ఆరోగ్య అధికారులకు రెండు నెలలుగా వృత్తి నైపుణ్యాలపై ఒకొక్క బ్యాచ్‌కు ఆరురోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు. జిల్లాలో మొత్తం 370మంది రెండునెలలు పాటు 9బ్యాచ్‌లకు జిల్లా ఆసుపత్రిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణా ముగింపుకార్యక్రమంలో డాక్టర్ లోకవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలిన గాయలు, రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స, ఎమర్జెన్సీ, మెడికల్ కేర్, గాయలకు కట్టుకట్టడం, కుట్లు వేయడం, ఇంజెక్షన్స్ ఐవి.ఫ్లూయిడ్స్ ఎక్కించడం, పాము, కుక్క కాటులకు చికిత్స వంటివాటిపై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు పాల్‌రవికుమార్, ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, హరిగోపాల్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ హమ్మద్‌రఫి, సీనియర్ అసిస్టెంట్ గిరిధర్‌రెడ్డి, టిబి.పర్య వేక్షణకులు ప్రభాకర్, స్టాఫ్‌నర్సులు యజ్ఞసేన, గాయత్రి, నాగరత్న, రమాదేవి, లెప్రసి అధికారులు సమ్ముప్రసాద్, వేణుగోపాల్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పవన్‌ను విమర్శించడం తగదు

### మైఫోర్స్ మహేష్

మదనపల్లెక్రైం, జులై 22 ప్రభాతవార్త



తల్లి, చెల్లిని పట్టించుకోని వారు జన సేన నేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శిం చడం తగదని మదనపల్లె జనసేన నాయ కులు మైఫోర్స్ మహేష్ అన్నారు. శని వారం ఆయన మాట్లాడుతూ సొంత బాబాయ్‌ని చంపిన నిందితులు సిఎం జగన్‌కు తెలి సినా ఏమిచేశారని ప్రశ్నించారు. పవన్‌కళ్యాన్‌కు నీతులు బోధించడం ఎంత వరకు సబబు అన్నారు. వాలంటర్లీ ద్వారా ప్రజల డేటాను సేకరించి హైదరా బాద్‌లోని ఎఫ్ఓఏ కంపెనీలో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ఇలాంటి నీచ చరిత్ర కలిగిన వైకాపా నాయకులకు మా పార్టీ పవన్‌కళ్యాణ్‌ను ప్రతి సమా వేశంలో కించపరిచే విధంగా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజ లు వైకాపాకు బుద్దిచెప్పే కాలం ఆసన్నమైందన్నారు.

## విశ్వం కళాశాలలో న్యాక్ బృందం పరిశీలన

కురబలకోట, జులై 22 ప్రభాతవార్త :



అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలోన్యాక్ బృందం రెండు రోజులు పాటు పరిశీలించింది. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదు పాయాలు స్పోర్ట్స్, హాస్టల్ సదుపాయాలు, వాహన సదుపాయాలను, విద్యా బోధనలను పరిశీలించారు. బిటెక్, ఎంటెక్, ఎంబిఏ తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యాబోధనలను అడిగి తెలుసు కొన్నారు. ఇండోర్‌స్టేడియం, జిమ్ సెంటర్, బాస్కెట్‌బాల్ కోర్టులను పరిశీలిం చారు. విద్యా ర్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పలు ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టింది. టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న పలు సదుపాయాలపై క్షుణ్ణంగా తెలుసు కొన్నారు. కళాశాలలో నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంటుతో పాటు వివిధ అధ్యా యన కేంద్రాలను పరిశీలించారు. న్యాక్‌బృందం కళాశాల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తలికించారు. న్యాక్‌బృందాన్ని కళాశాల ఛైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు.

## గోల్డన్‌వ్యాలీ హైస్కూల్‌లో ఎన్నికలపై అవగాహన

కురబలకోట, జులై 22 ప్రభాతవార్త :



అంగళ్ళు సమీపంలోని గోల్డన్‌వ్యాలీ బిఈఎస్ మోడల్ హైస్కూల్‌లో శని వారం ప్రజాప్రతినిధులు ఎన్నికలపై విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రజాస్వామ్యం దేశంలో ప్రతినిధులను ఏ విధంగా ఎన్నుకొంటారో విద్యార్థులకు వివరించారు. 18ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని భవిష్యత్తులో ఎన్నికల్లో ప్రతినిధులు ఏ విధంగా ఓటుహక్కు ద్వారా ఎన్నుకునే విధానం గురించి విద్యార్థులకు అవగా హన కల్పిం చారు. కార్యక్రమంలో గోల్డన్‌వ్యాలీ కళాశాల కరస్పాండెంట్ ఎన్‌వి. రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న జరిగే మాదిగల సభను జయప్రదం చేయండి

రామసముద్రం, జులై 22 ప్రభాతవార్త :

ఆగస్టు2న హైదరాబాద్‌లో జరిగే మాదిగల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు కోరారు. ఈ సభకు జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, వ్యవస్థాపకులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. శనివారం మదన పల్లెలోని అక్షయపంక్షన్‌హాలులో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవరాజు, రాజేష్, గంగాధర్, కొండప్ప, సుధాకర్, హరి, విశ్వనాథ్, గంగాధర్, నారాయణ రామచంద్ర, మంజు తదితరులు పాల్గొన్నారు.

## 25న వాహనాలకు వేలంపాటలు

రామసముద్రం, జులై 22 ప్రభాతవార్త:

వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలకు ఈనెల 25న స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు రుసుం చెల్లించి పాడుకోవచ్చునన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్‌లో బూత్ కన్వీనర్‌లు నేతి వెంకటరమణ, నేతి రమేష్‌బాబు

వీరబల్లి జులై 22, ప్రభాతవార్త



మండలంలోని సానిపాయ గ్రామం బూతు నెంబర్ 230లోని ఓటరు జాబి తాలోని అందర్నీ ఇంటింటి సర్వే చేసి ఆ సర్వే రిపోర్టును సంబంధిత వి ఎల్ ఓ లకు శనివారం అందజేసినట్లు మండల టిడిపి బీఎల్ఏలు నేతి వెంకట రమణ నేతి రమేషు తెలిపారు ఈ సందర్భంగా వారు సుమారు 30 కుటుం బాలు ఇంటింటా తిరిగి చనిపోయిన వారి ఓట్లను మరియు డోర్ నెంబర్ లేని ఓట్లను గుర్తించి చనిపోయిన వారి ఓట్లకు ఫాం సెవెన్ ఎంటర్ చేసి బియల్‌ఓ లకు ఇవ్వడం జరిగింది. అలాగే ఓట్లు లేని వారిని గుర్తించి ఓట్లు నమోదు చేయిం చడం జరిగిందనీ తెలిపారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 52 కేసులు పరిష్కారం

కడప లీగల్, జులై 22, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఏపీ రాష్ట్ర న్యాయ సేవా ధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం మోటారు వాహనాల ప్రమా దాలకు సంబంధించిన కేసులు భూసేకరణ కేసులకు ప్రత్యేక లోక్అదాలత్ నిర్వహిం చారు. జిల్లా వ్యాప్తంగా 3 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. కడపలో 1, ప్రొద్దుటూరు 1, రాయచోటిలో 1 బెంచీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 52 కేసులు పరిష్కరించి రూ.3,18, 15,000 మొత్తం కక్షిదారులకు చెల్లించడం జరిగింది. ఈ ప్రత్యేక లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తులు, లోక్‌అదాలత్ మెంబర్లు, కక్షిదారులు వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి కేసులను పరిష్క రించు కోవడం జరిగింది. ప్రత్యేక లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందుకు న్యాయ వాదులకు, వవైద్యధికారులకు, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారులకు, ఆకాశ వాణి, కడప వారికి అడ్వకేట్ క్లర్కులకు జిల్లా ప్రధాన న్యామూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ అన్నపూర్ణ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## బీఎల్‌ఓలపై చర్యలు తీసుకోవాలి

జమ్మలమడుగు, జులై 22, ప్రభాతవార్త:



ఓట్ల జాబితా చేర్పులు మార్పులలో ఇంటింటి సర్వేలో వాలంటీర్లు పాల్గొన కుండా చూడాలని ఎన్నికల తహసీల్దార్ షఫీకి వినతిపత్రాన్ని బిజెపీ నాయకులు అందజేశారు. అనంతరం మేకల ఆంజనే యులు మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో ఇంటింటికి ఓటర్ల సర్వే కార్యక్రమంలో బీఎల్‌ఓలు వాలంటీర్ల తో కలిసి ఇంటింటా సర్వేలో పాల్గొన్నారు. వైసీపీ నాయకులు పదే పదే మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ తెచ్చిన వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేయాలని చెప్పారని దీని వలన ఇతర రాజకీయ పార్టీ సానుభూతి పరుల ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగే అవకాశం ఉన్నందున ఇంటింటి సర్వేలో వాలం టీర్లు దూరంగా పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో బీపీపీ నాయకులు కుంద వరం పుష్పరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2023 ఈ పంట నమోదు గురించి మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

జమ్మలమడుగు, జులై 22, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో క్షేత్ర స్థాయి సిబ్బందితో ఈ పంట నమోదు 2023 గురించి మండల స్థాయి శిక్షణ సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవ సాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సమావేశంలో ఏడీఏ వి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఖరీఫ్ 2023 పంట నమోదు చేసే సమయంలో పాటించాల్సి న విధి విధానాలు సిబ్బం దికి తెలిపారు. జియో కోఆర్డినేటర్ల ద్వారా పంట నమోదు కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా ఈ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడు తూ క్షేత్రస్థాయిలో గ్రామ వీఆర్వో, గ్రామ సర్వేయర్, మరియు వ్యవ సాయశాఖ సిబ్బంది కలిసి అనుసంధానంగా పంట నమోదు ప్రక్రియ చేయాలని తెలిపారు. ప్రతి రైతుకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు వారి సమస్యలను నివృత్తి చేయాలని తెలిపారు. అనంతరం క్షేత్ర స్థాయి సిబ్బందికి జులై మాసానికి సంబంధించి వైఎస్ఆర్ రైతు బరోసా మాసపత్రిక పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఏఏ, వీహెచ్ఏ ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## మణిపూర్ మహిళలపై హింసను ఆపాలి : సీపీఎం

జమ్మలమడుగు, జులై 22, ప్రభాతవార్త:




మణిపూర్‌లో మహిళలపై జరిగిన సంఘటన దేశం మొత్తం సిగ్గుపడే చర్య అని ఒంగోలులో గిరిజనుడిపై జరిగిన సంఘటన కూడా దారుణమైందని ఈ రెండు సంఘటనలపై మోదీ, జగన్ ఇద్దరూ బాధ్యులని వారిపై చర్యలు తీసు కోవాలని జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ తెలిపారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో మహిలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేందుకు ప్రధాని మోదీ పూనుకోవాలని హింసను అరికట్టేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేశారు. మేధావులు, ప్రజాస్వామికవాదులు, దేశ సమైక్య తను కోరుకునే వారు తక్షణం మోదీ ప్రభుత్వ మతోన్మాద చర్యలను ఖండించా లని లేకపోతే మణిపూర్ ప్రయోగం దేశవ్యాప్తంగా బీజేపీ ఆరెస్సెస్ అమలు చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్‌రెడ్డి, కమాల్‌బాషా, సుద్దపల్లి, భీమా తదితరులు పాల్గొన్నారు.

## పక్కరాష్ట్రాల సిఎంలను జగన్ ఆదర్శంగా తీసుకోవాలి

### జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి



మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :

పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా తీసుకోవాలని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీ నర్ రాందాస్‌చౌదరి తెలిపారు. శనివారం కమ్మవీధిలోని జనసేన పార్టీకార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్య ప్రదేశ్ లో ఓ వ్యక్తిమీద అక్కడి ఉన్మాది మూత్రవిసర్జన చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ అతనిని పిలిచి నా పాలనలో ఇలాంటి సంఘటన జరగడం భాదాకరమని అతని కాళ్ళుకడిగి క్షమించమని అడగడం ఎంతో ఔదార్యానికి నిదర్శన మన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తలలో గుజ్జుతప్ప మెదడు లేదన్నారు. ఒంగోలులో ఓ దళితునిపైనలుగురు సామూహికంగా మూత్ర విసర్జన చేస్తే ముఖ్యమంత్రి ఒక్క స్టేట్‌మెంటు కూడా ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వైకాపా నాయకులు ఏ కార్యక్రమం చేసినా పవన్‌కళ్యాన్‌పైనే విమర్శలు చేస్తున్నారని ఇలా చేయడం మంచి పద్దతి కాదని చెప్పారు. పవన్‌కళ్యాన్ కనుసైగ చేస్తే జనసేన పార్టీ నాయకులు సైనికుల్లా మారి వైకాపా నాయకులను ఎక్కడిక్కడ ఎండగడుతా మన్నారు. కార్యక్రమంలో నాయకులు గ్రానైట్‌బాబు, చంద్రశేఖర్, గద్దం లక్ష్మీపతి, కుమార్, నాగవేణి, లవన్న, నవాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ లేఅవుట్ పత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జులై 22, ప్రభాతవార్త



అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో దిగువ మధ్య తరగతి ఎగువ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 45 ఎకరాలలో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్షిప్ ప్లాట్ల లేఅవుట్ పత్రాలను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విడుదల చేశారు శనివారం స్థానిక మున్సి పల్ కార్యాలయ సమావేశ భవనంలో అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథా రిటీ ఛైర్మన్ గురు మోహన్ అధ్యక్షతన మధ్యతరగతి కుటుంబాలకు అను గుణంగా ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్షిప్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. మార్కెట్ రేటు ప్రకారం ఆ ప్రాంతంలో 8 నుండి 10 లక్షలు ఒక సెంటుకు ధర పలుకుతోందని కానీ ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఒక సెంటు ధర 5 లక్షల 8 వేల 200 రూపాయలుగా నిర్ణయించి అమ్మకానికి ఉంచిందన్నారు పొద్దుటూ రు ప్రజలు ఎవరైనా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు దర ఖాస్తు చేసుకునే వారు మొదటగా 10శాతం నగదును అన్నమయ్య అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ పేరుతో జమ చేయవలసి ఉంటుందన్నారు. అనంతరం మూడు నెలలకు ఒకసారి 30శాతం చెల్లిస్తూ సంవత్సరంలోగా పూర్తి నగ దును చెల్లించవలసి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరు పట్టణాన్ని బృందా వనంలా మారుస్తామన్నారు కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ రమణయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విసి నందన్ వైసిపి నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి వరుకుటి ఓబు ల రెడ్డి పట్టణ వైసిపి అధ్యక్షులు కామిశెట్టి బాబు, బండారు సూర్యనారా యణ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య సేవలెక్కడ..?

### – విజిలెన్స్ అధికారుల తనిఖీలో బయటపడ్డ వాస్తవాలు

కలికిరి, జులై 22, ప్రభాతవార్త:



కలికిరి మండలం మహల్‌లో రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించి ప్రారంభమైన కమ్యూనిటీ హెల్త్ భవనాన్ని శనివారం కడప రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ఎస్.మాసూంబాషా ఆదేశాల మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఇన్‌స్పెక్టర్ టి.రెడ్డప్ప, జియాలజిస్ట్ శ్రీనివాసులు బృందం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఇద్దరు గైనకాల జిస్టులు డ్యూటీ రిజిస్టర్‌లో సంతకాలు చేయకపోవడాన్ని అధికారులు గుర్తించారు. అదే విధంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆపరేషన్ థియేటర్ లేకపోవడం ఆసుపత్రికి సంబంధించి సరైన ఫర్నీచర్ లేకపోవడాన్ని వారు తనిఖీలో గుర్తిం చారు. దీంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అరాకొర వైద్య సేవలు అందుతున్నట్లు విజిలెన్స్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. ఆసుపత్రి లో 13 మంది వైద్యాధికారులు ఉండాల్సి ఉండగా 9 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు వారు కూడా బయటి ప్రాంతాల నుంచి విధులకు హాజరవు తున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హెల్త్ సెంటర్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఆసుపత్రిలో జూనియర్ అసి స్టెంట్, డీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని ముగ్గురు వైద్యాధికారుల పోస్టులు కూడా భర్తీ చేయాల్సి ఉందని ఆసుపత్రి సిబ్బంది విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభమై చాలలా సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేయాల్సి న డీసీహెచ్‌వో ఒక్కసారి కూడా సెంటర్‌ను తనిఖీ చేయకపోవడాన్ని అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పినట్లు సమాచారం. వైద్యులు హెల్త్ సెంటర్‌కు రావడం, సాయంత్రం వరకు ఉండడం వెళ్లడం తప్ప రోగులకు సరైన వైద్య సేవలు అందించలేకపోతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం పరికరాలు మంజూరు చేయలేదని వైద్యాధికారులు చెబుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం అధికారులు స్పందించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యాధికారుల పోస్టులు భర్తీ చేసి ఆసుపత్రికి కావాల్సి న పరికరాలను, సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా చూడాల్సి ఉంది.

## ఈ పంట నమోదు యాప్‌పై శిక్షణా కార్యక్రమం

కమలాపురం, జులై 22, ప్రభాతవార్త:



కమలాపురం పరిధిలోని కమలా పురం మండలం గ్రామ వ్యవసాయ సహా యకులు, గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేయర్లకు కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయంలో శనివారం ఈ క్రాప్ బుకింగ్ యాప్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయాధికారి ఎం.సరస్వతి మాట్లాడుతూ ఖరీఫ్-2023కు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ జియో కోఆర్డినేటర్లు సమన్వయం చేయడం వలన ఖచ్చితమైన సర్వే నెంబరులోనికి వెళ్లినప్పుడు మాత్రమే యాప్ నందు మొబైల్ కెమెరా ఓపెన్ అయ్యి పంట నమోదు చేయుటకు వీలవుతుందని వివరించారు. గ్రామ స్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకుడు, గ్రామ రెవెన్యూ అధికారి సర్వేయర్ ముగ్గురు కలిసి ఒక బృందంగా ఏర్పడి ఈ పంట నమోదు చేస్తారని వివరిం చారు. ఈ పంట నమోదు చేస్తారని వివరించారు. ఈ పంట నమోదుతోనే సున్నా వడ్డీ, పంట రుణాలు, కనీస మద్దతు ధర ఇలా అన్ని రకాల పథకాలకు తప్పని సర న్నారు. తహసీల్దారు మాట్లాడుతూ తప్పులు లేకుండా పారదర్శకంగా ఈ క్రాప్ నమోదు చేయాలన్నారు. ఈ క్రాప్ టెక్నికల్ పర్సన్ వీఏఏ మహే శ్వర్‌రెడ్డి, ఈ క్రాప్ యాప్‌పైన, యాప్ పనితీరు గురించి అందరికి తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణాధికారి దస్తగిరి, కమలాపురం మండల పరిధి లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిపాడు ఎస్సీ, బీసీ కాలనీల రోడ్లు అధ్వాన్నం

### – తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, వాహనదారులు

కమలాపురం, జులై 22, ప్రభాతవార్త:



ఎర్రగుడిపాడు గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలల్లో లింకు రోడ్లు ఇరుకుగా వేయడంతో అధ్వాన్న స్థితిలో ఉన్నాయని జనసేన నాయకులు చాట్ల సురేంద్ర, బొమ్మగాండ్ల సుమన్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు ఇరుకుగా అధ్వానంగా ఉండడం వల్ల ఓ ప్రైవేటు స్కూలు వ్యాను ఇరుక్కుపోయిందని, ఈ దారి గుండా విద్యార్థులు నిత్యం పాఠశాలలకు వెళ్లాల్సి ఉందని ఈ రహదారులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రోడ్లను వెడల్పు చేసి బాగు చేయా లని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, బీసీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ విద్యను విధ్వంసం చేస్తున్న ప్రభుత్వాలు

కడప ఎడ్యుకేషన్, జులై 22, ప్రభాతవార్త:



కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం యూని వర్శిటీ విద్యను తీవ్ర సంక్షోభంలోకి నెట్టా యని రిటైర్డ్ ప్రిన్సి పల్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎ.చంద్రశేఖర్ విమర్శిం చారు. కడప నగరంలో జార్జిరెడ్డి, సీఎస్ ప్రసాద్ నగర్ (యూటీఎఫ్ భవన్)లో రెండు రోజుల పాటు జరుగుతున్న ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) లెక్కల ప్రకారం 1113 యూని వర్శిటీలు, 43,769 కళాశాలలుంటే 70శాతం యూనివర్శిటీలు, 90శాతం కళాశాలలు నాణ్యత లేని విద్యకు నిలయాలుగా నిరుద్యోగులు ఉత్పత్తి కేంద్రాలుగా మారాయన్నారు. 75 సంవత్సరాల ఆజాదికా అమృత్ మహోత్సవాలు జరుగుతునన సమయంలో కూడా 27శాతం మంది కూడా ఉన్నత విద్యను చేరుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ముందుగా బిబిపిడికిలి జెండాను పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు ఎగురవేశారు. క్లాసులలో పీడీ ఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న, ఎస్.కిరణ్ కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్, సునీల్, జానీత్ బాషా, రాష్ట్ర కోశాధికారి జాకీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, లోకేష్,జిల్లా అధ్యక్షులు నాగేశ్వర పాల్గొన్నారు.

## పక్కాగా ఓటర్ల పరిశీలన

గాలివీడు జులై 22, ప్రభాతవార్త



మండలంలోని పులికుంట గ్రామంలోని మూడు పోలింగ్ కేంద్రాల లో పక్కాగా ఓటర్ల జాబితాను పరిశీలిసు ్తన్నట్లు సర్పంచ్ పార్థసారధి రెడ్డి తెలి పారు శనివారం పల్లెలో 214 పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించడంతోపాటు మరణించిన వారిని వివాహమై వెళ్ళి న యువతులు గ్రామం వదిలి వెళ్లిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగిం చడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో బిఎల్ఏ నాగేశ్వరరావు బూత్ కన్వీ నర్ టోపివలి టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

## పంట నమోదు యాప్‌పై అవగాహన కార్యక్రమం

### ఎంఏఓ లక్ష్మీ ప్రసన్న

మైదుకూరు జులై 22, ప్రభాతవార్త



మైదుకూరు మండల పరిధిలోని శివపురం రైతు భరోసా కేంద్రం నందు శనివారం పంట నమోదు యాప్ రూప కల్పనపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిని లక్ష్మీప్రసన్న అధ్యక్షత వహించారు. ఖరీఫ్-2023వ సంవ త్సరానికి గాను ఈ- క్రాప్ పై ఒకరోజు శిక్షణ నివ్వడం జరిగింది. పంట నమో దులో ఎదురయ్యే సమస్యలు వాటిని అధిగమించే విధానంపై శిక్షణలో వివరిం చారు. ప్రతి సర్వే నెంబర్ పంటను పక్కాగా నమోదు చేయాలని సూచించడం జరిగింది. కార్య క్రమంలో ఏ.ఎస్.ఓ జయచంద్రికతో పాటు గ్రామస్థాయి విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు సర్వేయర్లు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచన పెంచుకోవాలి : జెవివి

ప్రొద్దుటూరు అర్బన్ జులై 22, ప్రభాతవార్త



ప్రజలందరూ శాస్త్రీయ ఆలోచనా విధానం పెంచుకోవాలని జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సునీత అన్నా రు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శని వారం స్థానిక స్కాలర్స్ స్కూల్ నందు "శాస్త్రీయ ఆలోచన అంటే ఏమిటి" అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సునీత మాట్లా డుతూ ప్రతి దేశం అభివృద్ధి చెందాలంటే శాస్త్ర సాంకేతిక రంగాల్లో కృషి పెరగాలని అన్నారు. ప్రజలు అశాస్త్రీయ అంశా లైన వాస్తు, జ్యోతిషం వాటిని నమ్మ రాదని, ప్రశ్నించడం ద్వారా ప్రతి అంశం పైన తర్కించాలని, హేతు బద్దంగా ఆలోచించాలని అన్నారు. విరసం వరలక్ష్మి మాట్లాడుతూ కోడిగుడ్డును దిష్టి తీయడం కంటే దానిని ఉడకపెట్టు కొని తిన డం ఉపయోగం అని, పాముకాటుతో చాలామంది మంత్ర గాళ్ల దగ్గరికి తీసు కుపోవడం అహేతుకం అని అన్నారు. ఇలాంటి వారి ద్వారా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. దెయ్యం పట్టిందని చాలా మంది శారీరక బాధలు అనుభవిస్తున్నారని అన్నారు. రంగురాళ్ల పేరుతో, మహిమల పేరుతో పెద్ద వ్యాపారమే జరుగుతోందని అన్నారు. సైన్స్ పెరగడం తోనే మనుషులకు రక్షణ కలుగుతోందని, రక్తం గ్రూప్‌లపైన పరిశోధనలు జరిగాకనే ఎంతోమంది ప్రాణాలు కాపాడబడ్డాయని అన్నారు. ఇలా పరిశోధనలు జరపడం కోసం శాస్త్ర వేత్తలు చాలా రిస్క్ చేశారని అన్నారు. నమ్మకాలు మారవని, సైన్స్ నిత్య నూతనంగా మారుతుందని అన్నారు. నిజా లు తెలిసిన రోజు భయాలు పోతా యని అన్నారు. లాయర్ హరిత మాట్లాడుతూ గ్రహణాలను ఒక సైన్స్ అంశం గా చూడకుండా దాని చుట్టూ అనేక మూఢాచారాలు పాటించడం కరెక్ట్ కాదని అన్నారు. ప్రశ్నించడం వల్లనే సమాజం మారుతుందని అన్నారు. కార్యక్రమం లో జెవివి నాయకులు తవ్వాసురేష్, హెడ్మాస్టర్ రాజేంద్ర, స్కూల్ ఇన్‌చార్జ్ రాధ, మిసిమి, మెలని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాత చల్లా రాజగోపాల్ అభినందనీయుడు

ప్రొద్దుటూరు జులై 23, ప్రభాతవార్త



పొద్దుటూరు పట్టణంలో కొన్ని మాసాలుగా పేదల ఆకలి తీర్చేందుకు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ అభినందనీయుడని పలువురు బీసీ నాయకులు అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ నేత లు మాట్లా డుతూ పట్టణంలోని పాదచారులకు నిరాశ్రయులకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న చల్ల రాజగోపాల్ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు ప్రతి శని వారంతో పాటు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు భవి ష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో తిరస్థాయిగా నిలవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ నాయి బ్రా హ్మణ సంఘం శ్రీనివాసులు జీతంపల్లి రమణ బంగి శివ టైలర్ ప్రసాద్ ఈశ్వర్ రెడ్డి యేసునాథరెడ్డి నల్లం రవిశంకర్ గోపవరం సుబ్బరాయుడు భాష గంగాధర్ యాదవ్ నేలటూరు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంట నమోదుపై శిక్షణ

ప్రొద్దుటూరు జులై 23, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలంలో రైతులు పండిస్తున్న పంటలకు ఖరీఫ్ పంట నమోదు పై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ నజీద్ అహ్మద్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతీ రైతుకు పంట నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. పంట నమోదు విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించారదని, విఏఏ, విఆర్వోలు పంట నమోదు యాప్ పై అవగా హన కలిగి ఉండాలన్నారు. పంట నమోదు సమయంలో వీఆర్వోలు రికార్డ్ తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ప్రతీ రైతుకు పంట ధ్రువీకరణ పత్రం అందించాలన్నారు. అనం తరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన పంట నమోదు యాప్‌కు ఇప్పటి యాప్‌కి కొద్దిపాటి తేడా లున్నాయి అవి గమనించి పంట నమోదు చేయాలన్నారు. పంట వేసిన రైతు లకు మాత్రమే పంట నమోదు చేయాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంట భీమా , పంట నష్ట పరిహారం కానీ దక్కుతుంది కాబట్టి రైతులు కూడా దీనికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కార్యాల యం ద్వారా నియమించిన శిక్షణ అధికారి చిట్టిబాబు మండలంలోని విఏఏ లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

కడప ఎడ్యుకేషన్, జులై 22, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 25వ తేదీన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరు తూ పీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్‌బీ, ఎన్ఎస్‌యూఐ, టీఎన్ ఎస్ఎఫ్, ఆర్ఎస్‌వైఎఫ్, ఆర్ఎస్‌యూ విద్యార్థి సంఘాలు కోరారు. శనివా రం బంద్ పోస్టరును ఆవిష్కరణ చేసి అనంతరం ఐటీఐ కాలేజీ ఏడీ రత్నంరాజు, డిగ్రీ కళాశాల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీహరి సుబ్బారెడ్డిని కలిసి బంద్ కు సహకరించాలని సర్కులర్ ఇచ్చారు. విద్యార్థి సంఘాల నాయకులు సుబ్బరా యుడు, వలరాజు, జయవర్ధన్, భరత్, సుదీర్‌బాబు, నాగేంద్ర, చెన్న కేశవ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో ఇంత వరకు పూర్తిగా పాఠ్యపుస్తకాలు అందలేదన్నారు. పేద విద్యార్తులను ఉన్నత చదువులకు దూరం చేసి జీవో నెంబరు 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఓబయ్య, ఈశ్వర్ నాయక్, బానుప్రకాష్, అరుణ్, ఫరూక్ పాల్గొన్నారు.

# బాధ్యతతో విధులు నిర్వహించాలి

**పంజం, ధ్వజారెడ్డిలు**

**రైల్వేకోడూరు రూరల్, జులై 22 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట లక్ష్మీగారిపల్లె వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాసుపత్రిలో తనిఖీ చేస్తున్న వైద్యసిబ్బంది బాధ్యతగా పనిచేయాలని వారు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు చక్కటి వైద్యాన్ని అందించాలని వారు ఆదేశించారు. రానున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో వైద్యసేవలను అందజేయాలన్నారు. ముఖ్యంగా విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, చంద్ర, వైసిపి నాయకులు బత్తల సుబ్రమణ్యం, రమణారెడ్డి, రాజారెడ్డి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**– లక్కిరెడ్డిపల్లె జడ్జీ ఫయాజ్ ఉన్నీసా**

**లక్కిరెడ్డిపల్లె, జులై 22, ప్రభాతవార్త:**

చదువుకునే వయసులో బాల్య వివాహాలు చేస్తే చట్ట రీత్యా నేరమని లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జీ మండల లీగల్ సర్వీసెస్ అతారిటీ ఛైర్మన్ ఫయాజ్ ఉన్నిసా పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె జడ్పీ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికలు పాఠశాలకు వెళ్లి బాగా చదువుకొని మంచి విజ్ఞాన సదస్సుపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులు కూడా శిక్షార్హులన్నారు. ఏదైనా సమాచారం తెలిస్తే డయల్ 100కు సమాచారం తెలపాలన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు బాగా చదివించుకొని మంచి భవిష్యత్తుకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరెడ్డి, హెచ్ఎంవో జగన్మోహిని దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

**ఆర్డీవోను కలిసిన మాజీ ఎమ్మెల్యే జయరాములు**

**బద్వేలు, జూలై 22 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలోని చెన్నంపల్లె గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1616/1,2,3,4,5 లో ఉన్న 7 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి గురవుతుందని, ఆ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని మాజీ ఎమ్మెల్యే జయరాములు అన్నారు. శనివారం ఆర్డీవో ఆకుల వెంకటరమణను కలిసి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం కడపలో ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌ను కలిసి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జయరాములు మాట్లాడుతూ చెన్నంపల్లె సర్వే నెంబర్ 1616 లో ఉన్న 7 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, వెంటనే అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి స్వాధీనం చేసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి విలువైన స్థలాలు ప్రజా, ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడుతాయని విన్నవించారు. ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు కూడా తెలియజేయడం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయకపోతే సెంటు స్థలం కూడా దొరకదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని డిఎస్పికి కూడా తెలియజేయడం జరిగిందని, అయినప్పటికి వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కనపడుతుందన్నారు. ఇప్పటికే నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, రెవిన్యూ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టకపోతే ప్రభుత్వ భూమి పూర్తిగా అన్యాక్రాంతం అవుతుందన్నారు. భూమిని స్వాధీనం చేసుకోవడం వలన భవిష్యత్తులో ఏ ఒక్కరు ప్రభుత్వ భూములు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. లేకపోతే ప్రభుత్వ భూములన్నీ కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

**బ్రహ్మంగారి మఠం, జూలై 22 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కొత్త బసవాపురం గ్రామంలో నివాసం ఉంటున్న కొనగాని నరేష్ (30) అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతిచెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వివరాలలోకి వెళితే... నరేష్ ఇంటి లోపలికి వెళ్ళే విద్యుత్ వైరు కోతులు తెంచివేయడంతో వైరును సరిచేసే క్రమంలో విద్యుత్ వైరు చేతిపైన పడి షాక్ తగిలి స్పృహ కోల్పోవడం జరిగినది. అనంతరం స్పృహ కోల్పోయిన నరేష్‌ను కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా అప్పటికే నరేష్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ పెద్ద దిక్కు అయిన నరేష్ విద్యుద్ఘాతంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతి చెందిన నరేష్‌కు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారని, కుటుంబ పెద్ద చనిపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యుద్ఘాతంతో నరేష్ మృతిచెందిన సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# డంపింగ్ యార్డుకు 10 ఎకరాలు స్థలం కేటాయింపు

**పీలేరు, జూలై 22**

**ప్రభాతవార్త :**



పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి సంబంధించి డంపింగ్ యార్డుకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. శనివారం మండలంలోని ముదుపులవేముల పంచాయతీ సర్వే నెంబరు 1247- 2,1248లో 10ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి సంబంధించి డంపింగ్ యార్డు స్థల సమస్య గత కొంత కాలంగా ఉండేది. ఈ విషయంపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి పీలేరు గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డు స్థలం కేటాయించినట్లు తెలిపారు. కార్య క్రమంలో ఈఓ ప్రసాద్‌రెడ్డి, శానిటరీఇన్స్‌పెక్టర్ రవికుమార్‌లు

# స్థానిక ఎస్ఈబి కార్యాలయంలో వాహనాల వేలం పాట

**పీలేరు, జూలై 22 ప్రభాతవార్తః**



అన్నమయ్య జిల్లా రాయచోటి ఎస్ఈబీ సూపరింటెండెంట్ మధుసూధన్ ఆధ్వర్యంలో పీలేరు ఎస్ఈబీ స్టేషన్‌లో సారాయి కేసులో పట్టుబడిన 8 వాహనాలకు వేలం పాట నిర్వహించగా ప్రభుత్వం ధర రూ.46300 కాగా జీఎస్‌టీతో సహా ప్రభుత్వానికి రూ.70,918లు ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ గురు ప్రసాద్, ఎస్సై లక్ష్మీ నరసయ్య సిబ్బంది, వేలం పాట పాడదలచినవారు పాల్గొన్నారు.

# విత్తనశుద్ధి చేసి వేరుశెనగ సాగుచేయాలి



**కొండాపురం, జూలై 22, ప్రభాతవార్త ః**

కొండాపురం మండలంలోని మురగంపల్లెలో శనివారం మండల వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయాధికారి మాట్లాడుతూ వేరుశెనగ పంట సాగుచేసే ప్రతి రైతు 1కేజీ విత్తనానికి ఐదు గ్రాముల ట్రైకోడెర్మావిరిడిలో విత్తనశుద్ధి చేయాలని తెలిపారు. పంట చుట్టూ కంచెపంటగా జొన్న నాలుగుసాళ్ల వేసుకోవాలని తెలిపారు. దీని ద్వారా రసంపీల్చు పురుగును నియంత్రించవచ్చని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన ప్రతి పంట ఈ–పంటలో నమోదు చేసుకోవాలని, దీంతోనే ప్రభుత్వం అందించే రాయితీలు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఆర్బీకేల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**వీరపునాయునిపల్లె ః**

వీరపునాయునిపల్లె మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, రెవెన్యూ అధికారులకు, సర్వేయర్లకు తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఈక్రాప్ బుకింగ్‌పై శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయాధికారి శ్యామ్‌బాబు మాట్లాడుతూ ఈక్రాప్ బుకింగ్, జియో కోఆర్డినేటర్లు సమన్వయం చేయడం వలన ఖచ్చితమైన నిజమైన సర్వేనంబర్‌లోకి వెళ్లినప్పుడు మాత్రమే యాప్ నందు కెమెరా ఓపన్ అయి పంట నమోదు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈక్రాప్ బుకింగ్‌పై సూపర్‌చెక్ చేయడం కూడా జరుగుతుందని వివరించారు. టెక్నికల్ పర్సన్ గురునాయక్ ఈ క్రాప్ యాప్ పనితీరు గురించి అందరికీ తెలిపారు.

# బోగస్ ఓట్లకు చెక్



**వేంపల్లె, జూలై 22, ప్రభాతవార్త ః**

వేంపల్లె మండల వ్యాప్తంగా ఆగస్టు 21వ తేదీ వరకు నిర్వహించే ఓటర్ల సర్వేతో బోగస్ ఓట్లు తొలగిపోతాయని తహసీల్దారు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బూత్‌లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తారని, ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు, బోగస్ ఓట్ల ఏరివేతపై ఎన్నికల కమీషన్ దృష్టి సారించిందన్నారు. అర్హులైన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# కుల,మత, పార్టీలకతీతంగా జగనన్న పాలన

**ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి**



**రాజంపేట, జూలై 22 ప్రభాతవార్త :**

కుల, మత, వర్గ, పార్టీ ల కతీతంగా పని చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే నని రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీను వాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జగనన్న ఆదేశించారన్నారు. దీంతో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మొదలు కొని కౌన్సిలర్ల వరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గడప గడప వెళుతున్నారన్నారు. అదేవిధంగా అన్ని పనులు జరిగేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం చెప్పట్టడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కూచివారిపల్లి పంచాయతీ లో సర్వే నంబర్ 544లో ఉన్న 22, సెంట్ల త్రిభుజాకారం స్థలం లో గుత్తా వేంకటరామానాయుడు పేరు పెట్టి పార్కును నిర్మిస్తున్నామన్నారు. ఈయన 20ఏళ్ళు సర్పంచి గా చేసి ప్రజలకు ఎన్నో సేవలందించిన ఘనత మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. దేశానికి మహాత్మ గాంధీ లాంటివారు ఎలానో రాజంపేటకు వెంకట రామానాయుడు అంతటి వారని, ఈ రాజంపేట పట్టణం లో కళాశాలలకు స్థలాలు ఇచ్చిన గొప్ప దాతని ఆయన కొనియాడారు. ఈ యన పేరున పార్క్ నిర్మించేందుకు గతంలో ఉన్న తెలుగు దేశం ప్రభుత్వమే చేయలేదన్నారు. అలాంటి వ్యక్తి పేరు నిలబెట్టేందుకు పార్టీలకు అతీతంగా జగనన్న ప్రభుత్వంలో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషరు, వైస్ ఛైర్మన్, వార్డు కౌన్సీ లర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన గంధపుపీరు

**చిన్నమండెం, జులై 22ప్రభాతవార్త:**



మొహరం ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పీర్ల మకాన్ హిందు ముస్లింలు అత్యంత భక్తితో మొక్కుబడి గంధపు పీరును కొలువు తీర్చారు. ఈ సందర్భంగా మకాన్ కమిటీ సభ్యులు, ప్రజలు పీరుకు సదివింపులు చేసి సుందరంగా అలంకరించి భక్తితో కొలువు తీర్చారు. నాటి నుండి పీర్ల మకాన్ లో పండుగ సందడి నెలకొని ఉంది. మొహారం ఉత్సవాలలో భాగంగా 24వ తేదీ అగ్నిగుండాలు ఏర్పాటు, 28న లంగర్లతో సంతానం కలిగినవారు ఊరేగింపుగా మొక్కుబడుగులు తీర్చుకొంటారు. అదే రోజు రాత్రి 7 గంటలకు పెద్ద దర్గా గురువు సయ్యత్ అరిఫుల్లా హుస్సేని చదివింపులు నిర్వహిస్తారు. అనంతరం గందపు పీరు బాసికం మెరవని షాబాద్ ఖాన్ కుమారుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏజాన్ అలీఖాన్ ఇంటి నుండి బళ్లారి, పంజాబ్ బ్యాండ్, డ్రమ్స్ వాయిద్యాలతో పురవీధులలో అంగరంగ వైబవంగా జరుగుతుంది. అనంతరం పీర్ల మకానలో గంధపు పేరుకు బారికం అలంకరిస్తారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. 29వ తేదీ రాత్రి 10 గంటల నుండి గంధపునీరు మెరవాని కొబ్బరి డివిటిల మధ్య పురవీధులలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది హిందూముస్లిం సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని పీర్లమకాన్ సభ్యులు తెలిపారు.

# పార్టీని ఫిరాయించి విమర్శించడం తగదు

**– వైకాపా నాయకులు కృష్ణమోహన్ రెడ్డి**

**సుండుపల్లి, జులై 22ప్రభాతవార్త:**



కొంత మంది గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆర్థికంగా సంపాదించుకొని పార్టీ ఫిరాయించి ఎంపి, ఎమ్మెల్యేలను విమర్శించడం తగదని మండల వైకాపా నాయకులు కృష్ణమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి నేడు పార్టీపై విమర్శించడం హాస్యస్పదంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. త్వరలో మీ అక్రమాలు బయటికి తీసి మీ గురించి ప్రజలకు చెబుతామన్నారు. ఇలాంటి వ్యక్తులు పార్టీనివీడి పోవడంవలన పార్టీకిఎంతో మేలు చేసిన వారయ్యారని తెలిపారు.

# ముస్లిం సమాజం పట్ల చంద్రబాబు అండగా ఉంటారు

**– వి.ఎస్.అమీర్‌బాబు**



**కడప వైద్యవిభాగం, జులై 22, ప్రభాతవార్త:**

మైనార్టీ ముస్లిం వర్గానికి యూసీసీ ఉమ్మడి పౌర స్మృతి బిల్లుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెడితే ముస్లిం సమాజానికి నష్టం కలిగిస్తూ ఉంది. ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఉంటామని ఇదే మాటను మా నాయకుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు ముస్లిం మత పెద్దలతో, మైనార్టీ నాయకులకు చెప్పడం జరిగిందని కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు తెలిపారు. ముస్లిం పట్ల చంద్రబాబునాయుడు అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశాడని ఈ జిల్లాలో హజ్ హౌస్ నిర్మించి అలాగే మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సి.ఎస్.నాసర్ అలీ తెలుగు యువత పార్లమెంటు కార్యదర్శి రెహమాన్, డివిజన్ ఇన్‌ఛార్జిలు ఖాజాపీర్, ఆదిల్, హమీద్ బుఖారి, ఆరీఫ్, గౌస్ యూసుఫ్, మరియు నగర మైనార్టీ నాయకులు ఇజాజ్ సుభాన్, మాలన్ బి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, జూలై 22 ప్రభాతవార్త :**



పట్టణంలోని నెల్లూరురోడ్ లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం దేవాదాయ శాఖ ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాది రెడ్డి వెంకటరామిరెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పలు రకాల ప్రత్యేక విశేష పూజలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అలాగే సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకం ఉభయదాతలుగా 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, సతీమణి నాగమణి, చెన్నంపల్లె పాఠశాల హెచ్ఎం పబ్బుతి చక్రపాణి, సతీమణి శ్రీదేవి, రైస్ మిల్లు యజమాని నలదేశి రవీంద్ర యాదవ్, సతీమణి కీర్తన, స్వస్తిక్ బుక్ డిపో కొణతాలపల్లె శ్రీనివాసులు, సతీమణి వెంకట లక్ష్మీ, ఆదినారాయణ, సతీమణి సౌజన్య కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు వెంకట రమణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహక బహుమతులు

**చిట్వేలి, జులై 22 ప్రభాతవార్త**



చిట్వేలి హెల్ప్‌లైన్‌సొసైటి ఆధ్వర్యంలో శనివారం చిట్వేలి మండల పరిధిలోని నాగవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సిహెచ్ఎస్ బాద్యులు గాడి ఇంతియాజ్, ఎన్ఆర్ఐ ఇన్‌ఛార్జి సురేంద్రనాథ్‌లు మాట్లాడుతూ అజ్ఞాత దాత వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ప్రథమస్థానంలో మధురిమ ప్రగతికి 3500, ద్వితీయ స్థానంలో దివ్యకు 2500, తృతీయ స్థానంలో వర్షకు 2 వేల రూపాయలు నగదు అందించామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంతో సహాయం అందిస్తున్న దాతలకు వారు ధన్యవాదాలు తెలిపారు. పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులకు చేయూతనిస్తూ పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్న సిహెచ్ఎస్ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్, ఉజ్వల్‌కుమార్, సిహెచ్ఎస్ సభ్యులు గాల శివారెడ్డి, వరుణ్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**జూనియర్ న్యాయమూర్తి కె.లత**



**నందలూరు, జులై 22 ప్రభాతవార్త**

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, రాజంపేట కె.లత ఆధ్వర్యంలో సెప్టెంబరు నెల 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి నందలూరు కోర్టు, రాజంపేట కోర్టు పరిధిలో గల పోలీసు అధికారులతో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ క్రైమ్ మీటింగ్‌లో జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించాలని అధికారులకు ఆమె తెలియజేశారు. ఈ జాతీయ లోక్‌అదాలత్ సంబంధించి ప్రతిరోజు ఫ్రీ లోక్‌అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపి రాజంపేట ఎస్.రెహనా రసూల్, రాజంపేట సెకండ్‌క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ పి.శివశంకరయ్య, మన్నూరు సిఐ పుల్లయ్య, నందలూరు ఎస్ఐ అబ్దుల్‌జాకీర్, పెనగలూరు ఎస్ఐ పి.హేమాద్రి, రాజంపేట ఎస్ఐబి ఎస్ఐ ఎస్.ఇస్మాయిల్, రాజంపేట, మన్నూరు, చిట్వేలి ఎస్ఐలు పి.వెంకటేశ్వర్లు, భక్తవత్సలం, సుభాష్‌చంద్రబోస్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది, పిఎల్‌విలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**లక్కిరెడ్డిపల్లె, జులై 22, ప్రభాతవార్త:**



రేషన్ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లె మండల రేషన్ డీలర్ల సమీక్ష అధ్యక్షుడు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏపీ రేషన్ డీలర్ల రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని నేడు విజయవాడలో జరుగు మహాసభకు లక్కిరెడ్డిపల్లె రామాపురం, గాలివీడు మండలం డీలర్లు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లకు రావాల్సిన ఐసీడీఎస్ ఎండీఎం పాత బకాయిలు విడుదల చేయాలని అలాగే కరోనా సమయంలో మరణించిన డీలర్ల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. డీలర్ షాపు నిర్మించిన ఇంటి విద్యుత్తు కేటగిరి 2 నుంచి క్యాటగిరి వణుకు మార్చాలని అలాగే డీలర్లకు జీతాలు ఏర్పాటు చేయాలని ఇన్సూరెన్స్ కవరేజీ వర్తింపు చేయాలన్నారు.కార్యక్రమంలో డీలర్లు భాస్కర్, నాగరాజు, హరినాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, ఓబులేసు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులకు జగన్ ప్రభుత్వం శ్రీకారం



**కడప, జూలై 22 ప్రభాతవార్త :**

శనివారం కర్నూల్ పట్టణం లోని జిల్లా పరిషత్ సమావేశం మందిరం లో జరిగిన ఉమ్మడి కర్నూల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంమ్మెల్సీ ఎం. వి. రామచంద్ర రెడ్డి గారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. నాడు నేను ద్వారా కోట్ల రూపాయలు వెచ్చించి మౌలిక సదుపాయలు కల్పించి, పాఠశాలలను ఆధునికనించారని తెలియజేశారు. జగనన్న విద్యా కానుక జగనన్న గోరుముద్ద లాంటి ఇతర పథకాల ద్వారా విద్యార్థులకు ప్రయోజనకరమైన ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యల గురించి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

# జగనన్న పరిపాలనలో మేలు జరిందంటేనే మళ్ళీ ఓటువేయండి : ఎమ్మెల్యే రాచమల్లు

**రాజుపాళెం,**

**జూలై22,ప్రభాతవార్త.**



మన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో మీకు మీకుంటుంబనకు మేలు జరిగింటేనే మళ్ళీ మావైసిపి పార్టికి ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి మళ్ళీ జగనన్నే రావాలని కోరుకొండని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు.మండల పరిధిలోని వెలవలి గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ మాపాలనలో మాముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలతో మీకు అన్నిరకాలన్యాయం చేశారని మీరు మీకుటుంబసభ్యులు భావించితేనే మీరందరు ఒకే మాటగా మాకే ఓటు వేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో చాలాకాలం నుండి ఇప్పటికి నా నాయ కత్వంనే బలపరిచినవారికి ఋణపడి ఉన్నాని తెలిపారు.ఎన్నో అభివృద్ధి సనులు చేశానని ఇంకా కొన్ని మిగిలిన పనులు జగనన్న పరిపాలనలోనే పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అనంతరం ఎమ్మెల్యే సేవాపత్రాలను అర్హులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్‌భాష,మండల అధ్యక్షురాలు సాత్రిసలోమి,మండల ఉపాధ్యక్షురాలు కె.సుబ్బరత్నమ్మ,జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి,తాసిల్దార్ ఇందిరారాణి, యంపిడిఓ సయ్యదున్నీసా, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని తిలక్‌నగర్..

**కడప కార్పొరేషన్, జులై 22,**

**ప్రభాతవార్త:**



తిలక్‌నగర్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు. రోడ్లు, కాలువలు, కల్వర్టులు వంటి మౌలిక సదుపాయాలు నిర్మించలేదని తిలక్‌నగర్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు సోమిశెట్టి మోహన్ కుమార్, మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి, దళిత మిత్ర వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు అన్నారు. శనివారం వారు కడప నగరంలోని తిలక్‌నగర్‌లో పర్యటించారు. స్థానిక నివాసస్థులతో మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుంచి తిలక్‌నగర్‌లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కాలువలు లేక మురుగునీరు రోడ్లమీదకు ప్రవహిస్తోందన్నారు. వర్షపు నీరు మురికినీటితో కలిసి స్థానిక నివాస గృహాల్లోకి వస్తోందని బాధను వ్యక్తం చేశారు. మురికి నీరు, వర్షపు నీరు నిల్వ కారణంగా దోమల ఆవాస కేంద్రంగా, దోమల పునరుత్పత్తి కేంద్రంగా మారిందన్నారు. రోడ్లు సరిగా లేక పిల్లలు, మహిళలు, వృద్ధులు నడవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్తు వైరింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిలక్‌నగర్‌లో రోడ్లు, కాలువల నిర్మాణానికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మించలేదన్నారు. ఉపముఖ్యమంత్రి కడప మేయర్ కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. పిల్లలు చదువుకోవడానికి పాఠశాల నిర్మించలేదన్నారు. ఇప్పటికైనా కనికరించి తిలక్‌నగర్‌లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తిలక్‌నగర్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పాలెం భాస్కర్, ఎం.చంద్ర, ఎం.గంగరాజు, సోమిశెట్టి వెంకటేశ్వరరావు, బాషా, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటింటికి నల్లారి

**పీలేరు, జూలై 22 ప్రభాతవార్తః**



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదివారం నుంచి పీలేరు పట్టణంలో ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో పాల్గొంటారని మండల తెదేపా అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, కొత్తపల్లె శ్రీనాథ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికలను దస్టిలో ఉంచుకుని తెదేపా ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ – సంక్షేమ పథకాలు ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించడానికి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెదేపా శ్రేణులు, అనుబంధ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

**కడప, జూలై 22 ప్రభాతవార్త :**

రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని ఓబులవారిపల్లి మండలం చిన్న వరంపాడు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయాపడిన వారికి రెండు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేషియా అందిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. అంతేకాకుండా పాక్షికంగా గాయాపడిన వారికి వైద్యం పూర్తి ఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు. కాగా.. శనివారం రాత్రి తిరుపతి వైపు నుంచి కడపకు వస్తున్న ఆర్టీసీ బస్సును చెన్నై వైపు వెళుతున్న లారీ ఢీ కొన్న ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మృతి 20 మందికి పైగా ప్రయా ణికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరో ఇద్దరు మృతి చెందినట్లు ఇప్పటి వరకు సమాచారం. పాక్షికంగా గాయాలైన వారిని రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అంతరిక్ష విజ్ఞానంపై మొబైల్ ప్లానిటోరియం విద్యార్థులకు అవగాహన

**నందలూరు, జులై 22 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని అరవపల్లెలో గల విజడమ్ ఇంగ్లీష్ మీడియంస్కూల్‌లో అంతరిక్ష విజ్ఞానంపై మొబైల్ ప్లానిటోరి ప్లానిటోరియం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై వీడియోస్ ప్రదర్శించడం శనివారం జరిగింది. మామూలుగా ఇలాంటి ప్లానిటోరియం పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే ఉంటాయి. వాటిని చూడాలంటే ఆ నగరాలకు వెళ్లి చూడాల్సి వస్తుంది. అటువంటి ప్లానిటోరియన్ విద్యార్థిని విద్యార్థుల కొరకు మన స్కూల్లో అంతరిక్ష విజ్ఞానం పిల్లలకి ఎంతో అవసరమని స్కూల్లో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా వీక్షించారు. ఇలాంటివి పిల్లల అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.